# Climate Proofing Project (CPP)

## దేవరాంపల్లి సిపిపి ప్రాజెక్ట్

NABARD




# నేలకు సారం!
# రైతులకు మెరుగైన ఆదాయం!



## వాతావరణ నిర్ధారణ ప్రాజెక్ట్ (సిపిపి)

**ఎక్కడ ? :** తెలంగాణాలో జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, కాటారం మండలం, దేవరాంపల్లి, రేగుల గూడెం, రుద్రారం .

**ఎపుడు ? :** మార్చి, 2021 నుండి మార్చి 2025 వరకు

**ఏం చేశారు ? :** మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా సాగువిధానం మార్చారు.

**ఎవరు అమలు చేశారు ? :** నాబార్డ్ నిధులతో షార్ప్ సంస్థ అమలు చేసింది.

**ఎంత ఖర్చు చేశారు ? :** నాబార్డ్ ఇచ్చిన గ్రాంట్ రూ.41,00,594 లక్షలు.

**ఫలితం ఏమిటి ? :** ప్రతీ రైతుకు ఏడాదికి 20 నుండి 25 శాతం ఆదాయం పెరిగింది. సహజ వనరులను కాపాడి, భూములు సారవంతం చేసి, సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన పంటలు పండిస్తున్నారు.

బోర్ వెల్ రీచ్చార్జి పాయింట్‌తో
ఎండిన బోర్లకు జీవం పోశారు.
దీని వల్ల భూగర్భజలాలు పెరిగి
బోర్  ఏడాదంతా పనిచేస్తుంది.
పశువులకే కాదు, పంటలకు కూడా సమృద్ధిగా
నీళ్లు అందడం కోసం ఫారంపాండ్‌లను
నిర్మించారు.
చేపల పెంపకం ప్రోత్సహించి రైతుల ఆదాయం
పెంచారు . మట్టి అవసరం లేకుండా నీటితోనే
మొక్కలు పెంచే హైడ్రోపోనిక్ విధానం
పరిచయం చేశారు.
ఇవన్నీ... రైతులు అనుసరిస్తున్న
కొత్త వ్యవసాయ పద్ధతులు!
కరువు నేలలో సిరుల సాగుకు నాబార్డ్
సహకారంతో, షార్ప్ సంస్థ అమలు చేస్తున్న
క్లైమేట్ ప్రూఫింగ్ ప్రాజెక్ట్ విధానం ఇది.
పంటలు సరిగా పండని చోట వైవిధ్యమైన
పంటలతో రైతుల ఆదాయం ఎలా పెరిగిందో
తెలుసుకోవాలంటే..
తెలంగాణాలో జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా,
కాటారం మండలం, దేవరాం పల్లి, రుద్రారం
గ్రామాల్లో ఏం జరిగిందో తెలుసుకోవాలి.






## సిపిపి ప్రాజెక్ట్ అంటే ఏమిటీ?

పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల వాతావరణంలో తీవ్రమార్పులు చోటు  చేసుకుంటున్నాయి. కరువు పరిస్థితులు తలెత్తడంతో వ్యవసాయం దెబ్బతిని రైతులు, రైతుకూలీలు జీవనాధారం కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులను ఎదుర్కొని భూసారాన్ని కాపాడి, పంటల దిగుబడులు పెంచే ' వాతావరణ నిర్ధారణ ప్రాజెక్ట్ ' ని జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ , షార్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా  అమలు చేసి, భూమి, తేమ, పచ్చదనం వంటి సహజవనరులను కాపాడారు. దేవరాంపల్లి సిపిపి ప్రాజెక్ట్ 2021 సంవత్సరంలో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు వల్ల 311మంది రైతులు లబ్ది పొందారు. సాగువిస్తీర్ణం పెరిగింది.


















## ప్రాజెక్టు అమలు చేసిన వారి స్పందన

### సేంద్రియ సాగులో సిరులు



దేవరాంపల్లిలో వ్యవసాయం దెబ్బతినడానికి కారణాలను అన్వేషించిన అనంతరం, సిపిపి ప్రాజెక్ట్ 2021లో షార్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రారంభించాము. గతంలో సహజవనరుల అభివృద్ధికి ఇక్కడ వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ని అమలు చేశాం. అనంతరం వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల సేద్యం దెబ్బతినడంతో వాతావరణ నిర్ధారణ ప్రాజెక్ట్ ని అమలు చేశాం. ఇక్కడ వాననీటిని సంరక్షణ కోసం 3 ఫారం పాండ్స్ నిర్మించాము. ఆగి పోస్తున్న బోర్లకు రీఛార్జ్ చేయడం వల్ల నలుగురు రైతులు లబ్ధి పొందారు. సాగునీరు వృధా కాకుండా, రైతులకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, రెయిన్ గన్ సమకూర్చాము. భూసారం పెంచి, దిగుబడులు పెరిగేలా లోదుక్కుల ద్వారా నేలను గుల్ల పరిచాం. పచ్చి రొట్ట పైరులను పెంచి పొలంలోనే దున్నేయడం ద్వారా నేల సారం పెంచేలా రైతులకు అవగాహన కల్పించాం. చెరువు మట్టిని పొలాల్లో చల్లడం ద్వారా పంట దిగుబడులు పెరిగాయి. ఈ పనులకు నాబార్డ్ ద్వారా ఆర్థిక సాయం అందించగా షార్ప్ సంస్థ గ్రామాభివృద్ధి కమిటీ ద్వారా అమలు చేసింది. సిపిపి ప్రాజెక్ట్ విజయవంతం అయింది. పంటలు సరిగా పండని ప్రాంతంలో నేడు రెండు పంటలు పండిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 311మంది రైతులు లబ్ధిపొందారు.

**-ఎల్ చంద్రశేఖర్, డిడిఎం, నాబార్డ్ వరంగల్**

### వ్యక్తిగత ఆదాయ భద్రత పెరిగింది



పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల వాతావరణంలో తీవ్రమార్పులు చోటు చేసుకోవడం వల్ల తెలంగాణాలో జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, కాటారం మండలం, దేవరాంపల్లి, రుద్రారం గ్రామాల్లో వ్యవసాయ దిగుబడులు తగ్గిపోయి, రైతులు నష్టాల పాలవుతున్నారు. రైతుకూలీలు జీవనాధారం కోల్పోతున్నారు. ఈ పరిస్థితులను నాబార్డ్ అధికారులు ముందు ఉంచినపుడు, గతంలో అమలు చేసిన వాటర్ షెడ్ ప్రాజెక్ట్ కి కొనసాగింపుగా వాతావరణ నిర్ధారణ ప్రాజెక్ట్ని మంజూరు చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూమి, తేమ, పచ్చదనం వంటి సహజవనరులను కాపాడాము.ముందుగా ప్రాజెక్ట్ అమలు కోసం గ్రామాభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశాం. ఆధునిక సేద్యపు విధానాల పై అవగాహన కొరకు గ్రామ విజ్ఞాన వనరుల కేంద్రం ఏర్పాటు చేశాం. వ్యవసాయ నిపుణులతో శిక్షణ సదస్సులు నిర్వహించడమే కాక ఎక్స్పోజర్ విసిట్స్‌కి తీసుకొని వెళ్లి పంటల సాగు పై అవగాహన కలిగించాము. సేంద్రియ పంటలను ప్రోత్సహించి , వాననీటి సంరక్షణ కొరకు ఫారంపాండ్స్ తవ్వించాం. రైతుల శ్రమను తగ్గిండానికి వ్యవసాయ పరికరాలను సమకూర్చారు,ఫలితంగా ఇపుడు వ్యపసాయంలో నష్టాలు తగ్గాయి. సిపిపి ప్రాజెక్టు వల్ల రైతుల జీవనోపాధులు మెరుగు పడటమే కాక, వ్యక్తిగత, ఆదాయ భద్రత చేకూరింది.

**- కె.ఎన్. చారి, సీఇఓ, షార్ప్**

# రైతుల స్పందన



మాకు నాలుగున్నర ఎకరాల భూమి ఉన్నది. సిపిపి ప్రాజెక్టులో భాగంగా నాబార్డ్ వారు కోళ్లు, మేకలు పెంచుకోవడానికి, కూరగాయల సాగుకు సాయం చేశారు. షార్ప్ సంస్థ వారు సాగు విధానంలో సలహాలు ఇచ్చారు. ఇపుడు మాకు గతంలో కంటే ఎక్కువ ఆదాయం వస్తున్నది. కూరగాయల వల్ల ప్రతీవారం వెయ్యి నుండి రెండు వేల ఆదాయం వస్తుంది.

**-నందిలక్ష్మి,రేగులగూడెం, దేవరాంపల్లి**





మాకు నాలుగు ఎకరాల భూమి ఉంది. గతంలో సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడ్డాం. పంటలు సరిగ్గా పండేవి కాదు. ఇలాంటి పరిస్థితుల్లో నాబార్డ్ సిపిపి ప్రాజెక్ట్‌ని ఇక్కడ అమలు చేయడం వల్ల ఫారంపాండ్ తీపించాం. ఈ నీళ్ల మాకు వేసంగిలో కూడా పంటలకు పనికి వస్తున్నాయి. పశువులకు, ద్రవజీవామృతం చేసుకోవడానికి కూడా నీళ్లు ఉపయోగపడుతున్నాయి. ఫారం పాండ్ వల్ల నేలలో తేమశాతం పెరిగింది. కూరగాయలు కూడా మంచిగా పండుతున్నాయి.

**-సమ్మయ్య, దేవరాంపల్లి**





ఒకపుడు నేను కూరగాయలను నేల మీద సాగు చేసేవాడిని. దాని వల్ల వానలకు పంట దెబ్బతినేది. సరిగా దిగుబడి వచ్చేది కాదు. ఇపుడు సిపిపి ప్రాజెక్టులో భాగంగా షార్ప్ సంస్థ వారు పెండాల్స్‌కి సాయం చేశారు. కాకర,బీర, దొండ చిక్కుడు పందిర్ల మీద పండిస్తున్నాం. దీని వల్ల పంట బాగుంది. దిగుబడి కూడా పెరిగింది. మార్కెట్లో బాగానే కొంటున్నారు. పందిర్ల వల్ల గతంలో కంటే దిగుబడి పెరిగి ఆదాయం పెరింగింది. మాకు ఆర్థికంగా సహకరించిన నాబార్డ్ వారికి , అమలు చేసిన షార్ప్‌వారికి ధన్యవాదాలు

**-చల్లా రాజబాబు,దేవరాంపల్లి**





నాకు బోరు ఉంది కానీ ఎండిపోయింది. బోర్‌వెల్ రీఛార్జ్ చేస్తే నీటి మట్టం పెరుగుతుందని షార్ప్ సంస్థ సలహా ఇవ్వడంతో మా పొలంలో సిపిపి ప్రాజెక్ట్‌లో భాగంగా బోర్‌వెల్ రీఛార్జ్ చేపించాను. ఇప్పుడు వాన నీరు అంతా పాయింట్‌లో స్టోర్ అయి, బోరు పనిచేస్తున్నది. నేడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుంటున్నాం. ఇలాంటివి చాలా మంది రైతులకు అవసరం. నాబార్డ్, షార్ప్ సంస్థలకు ధన్యవాదాలు

**-చీమల నర్సింహులు, దేవరాంపల్లి**



దేవరాంపల్లి ఊట చెరువులో పూడిక ఏర్పడటం వల్ల నీరు తగ్గిపోయి చేపల పెంపకానికి ఇబ్బందులు కలిగాయి. ఇలాంటి పరిస్థితిలో షార్ప్ సంస్థ వారు సిపిపి ప్రాజెక్ట్‌లో భాగంగా చెరువులో పూడికి తీయించారు. అంతే కాక మాకు సిపిపి ద్వారా రూ.23,500 నాబార్డ్ గ్రాంట్ మంజూరు చేశారు. దాంతో చేప పిల్లలను సమకూర్చుకొని పెంచుతున్నాం. ఇపుడు చేపల పెంపకం ద్వారా ఈ సంవత్సరం రూ.2,50,000 ఆదాయం పెరిగింది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్తే మా సొసైటీ మరింత డెవలప్ అవుతుంది. నాబార్డు సాయం వల్ల మా మత్స్య కారులంతా ఆనందంగా ఉన్నాం.

**- మత్స్యకార సంఘం సభ్యులు, దేవరాంపల్లి**





ఇంతకు ముందు మేం కాలువల ద్వారా పంటలు పండిరచేది. రెండు రోజుల సమయం పట్టేది.ఇపుడు నాబార్డు వారు సిపిపి ప్రాజెక్టు ద్వారా మాకు స్పింక్లర్‌లు ఇచ్చారు వీటి వల్ల నీరు ఆదా అవ్వడమే కాక ఒక్క రోజులోనే పొలమంతా తడుస్తున్నది. అన్ని రకాల పంటలకు సమంగా నీరు అందుతోంది. కాయగూరలకు పట్టిన దుమ్ము, ధూళి పోయి ఫ్రెష్‌గా కనిపిస్తున్నాయి. స్పింక్లర్ల్ మస్తు ఉపయోగ పడుతున్నాయి.

**-జోడె బాబు,దేవరాంపల్లి**





సిపిపి ప్రాజెక్ట్‌లో భాగంగా 160 మంది రైతులను ఎంపిక చేసుకొని సేంద్రియ విధానంలో అంతర పంటలను సాగుచేపించాం. ప్రధాన పంటలకు ముందు, పచ్చిరొట్ట ఎరువుగా జీలుగను పండించి భూమిలో కలియదున్నాం. 32 ఎకరాల్లో చెరువు మట్టి తోలించాం. పంచగవ్య, ద్రవ జీవామృతం తయారీలో కూడా రైతులకు అవగాహన కల్పించాం. వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని ఎలా సాగు చేయించాలో వివిధ సాగు విధానాలు నేర్పించాం. ఫలితంగా ఈ రోజు వ్యవసాయంలో నష్టాలు తగ్గించాం.

**-బొరకుంట రాజయ్య, దేవరాంపల్లి వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ఛైర్మన్**






ఇంతకు ముందు మావన్నీ బీడు భూములు. ఏ పంట వేసినా కనీసం పెట్టుబడి కూడా మిగిలేది కాదు. సిపిపి ప్రాజెక్ట్‌లో భాగంగా ఇపుడు చెరువులో మట్టి వేసి,లోదుక్కులు దున్నించడం వల్ల నేలలో సారం పెరిగింది, అన్ని రకాల కాయగూరలు మంచిగా పండుతున్నాయి. ఆదాయం మస్తుగా పెరిగింది.

**-దావు రాములు ,దేవరాంపల్లి**

# సిపిపి ప్రాజెక్ట్ ఫలితాలు

1, ప్రాజెక్ట్ అమలు కోసం గ్రామాభివృద్ధి కమిటీ ఏర్పడింది.
2, సేద్యపు విధానాల పై అవగాహన కొరకు గ్రామ విజ్ఞాన వనరుల కేంద్రం ఏర్పాటు చేసుకున్నారు.
సేద్యంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి రైతులంతా సమావేశాలు నిర్వహించి చర్చిస్తుంటారు.
వ్యవసాయ నిపుణులతో శిక్షణ సదస్సులు నిర్వహించడమే కాక ఎక్స్‌పోజర్ విసిట్స్‌కి తీసుకొని వెళ్లి పంటల సాగు పై అవగాహన కలిగించారు.
3, వాననీటిని సంరక్షణ కోసం 3 ఫారం పాండ్స్ నిర్మించారు. బోర్లు ఎండి పోకుండా నలుగురు రైతులకు బోర్‌వెల్ రిఛార్జ్ పాయింట్‌లు ఏర్పాటు చేశారు
4, సేంద్రీయ పంటల కోసం జీవన ఎరువులు తయారు చేసుకొని, ద్రవ జీవామృతంతో మొక్కలను పెంచుతున్నారు.
5, సాగునీరు వృథా కాకుండా, రైతులకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, రెయిన్ గన్ సమకూర్చారు.
6, భూసారం పెంచి, దిగుబడులు పెరిగేలా లోదుక్కుల ద్వారా నేలను గుల్ల పరిచారు. పచ్చి రొట్ట పైరులను పెంచారు. చెరువు మట్టిని పొలాల్లో చల్లారు.
7, హైడ్రోపోనిక్స్ విధానం, పందిరి కూరగాయల సాగును ప్రోత్సహించి నాణ్యమైన దిగుబడులను పెంచారు. కలుపు నివారించి తేమను కాపాడడానికి మల్చింగ్ విధానం అమలు చేశారు.
8, చెరువుల్లో చేపల పెంపకానికి ఆర్థిక సాయం అందించి, ప్రోత్సహించారు.
9, కోళ్లు , మేకల పెంపకానికి ఆర్థిక సాయం చేశారు.
సేద్యంలో శ్రమను తగ్గిండానికి రైతులకు వ్యవసాయ పరికరాలను సమకూర్చారు, సిపిపి ప్రాజెక్టు వల్ల రైతుల జీవనోపాధులు మెరుగు పడటమే కాక, వ్యక్తిగత, ఆదాయ భద్రత చేకూరింది. వాతావరణ మార్పులను తట్టుకునేలా సాగు చేస్తే, వ్యవసాయంలో నష్టాలు తగ్గించి, సుస్థిర సేద్యం చేయవచ్చు అని దేవరాంపల్లి రైతులు నిరూపించారు.















గ్రామ వాటర్ షెడ్ అభివృద్ది కమిటి
NABARD
దేవరాంపల్లి , మం॥కాటారం, జి॥ జయశంకర్
నిర్వహణ : షార్ప్ (SHARP) సంస్థ
ఆర్థిక సహాకారం : నాబార్డ్ (NABARD)
కమిటి సభ్యుల వివరాలు
క్రసం పేర్లు హోద గ్రామం ఫోన్ నెం.
1 శ్రీ బోర్రకుంట రాజయ్య అధ్యక్షులు దేవరాంపల్లి 9848223652
2 శ్రీ చిగురు లక్ష్మి ఉపాధ్యక్షులు దేవరాంపల్లి 8008774576
3 శ్రీ తూటి సమ్మక్క కార్యధర్శి దేవరాంపల్లి 9705458657
4 శ్రీ చింతల శ్రీదేవి కోశాధికారి దేవరాంపల్లి 9963964339
5 శ్రీ అన్నవేన సమ్మయ్య సభ్యులు దేవరాంపల్లి 9959532633
6 శ్రీ కుసుమ మంజుల సభ్యురాలు దేవరాంపల్లి 6304135416
7 శ్రీయం.డి రుమాణ సభ్యురాలు దేవరాంపల్లి 8376795804
8 శ్రీ అన్నవేన రజిత సభ్యురాలు దేవరాంపల్లి 9908133532
9 శ్రీ సోదారి రాజమ్మ సభ్యురాలు దేవరాంపల్లి 8184969300
10 శ్రీ మేకల ఈశ్వరి సభ్యురాలు దేవరాంపల్లి 9963964181
11 శ్రీ శనిగరం సమ్మక్క సభ్యురాలు దేవరాంపల్లి 9618830246
12 శ్రీ దుర్గం సమ్మక్క సభ్యురాలు దేవరాంపల్లి 7893228219



*Supported by*

**National Bank for Agriculture and Rural Development**

*Implimented By*

**SOCIETY FOR HEALTH, AGRICULTURE AND RURAL PEOPLE (SHARP)**

Office:H.No:4-210/2, Mothkur Mandal, Yadadri Bhonagiri Dist. Telangana-508277

